నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
గురువారం 17 జూలై 2025
పేజీలు - 09





# భూకబ్జాలపై కొరడా!




- ప్రభుత్వ ఆదేశాలతో చింతకొమ్మదిన్నె రెవెన్యూ అధికారుల దూకుడు
- మామిళ్ళపల్లె రెవెన్యూ పరిధిలో భూఅక్రమాలపై సర్వే
- 29.46 ఎకరాల ఆక్రమిత భూములు స్వాధీనం
- ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తూ నోటీస్ బోర్డులు ఏర్పాటు
- మండలంలోని ఇతర ప్రాంతాల భూకబ్జాలపై కూడా సర్వే

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లాలో భూకబ్జాలు శృతిమించుతున్నాయి. విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి యదేశ్ఛగా సాగు చేస్తున్నారు. కొండలు, గుట్టలు, కాల్వలు, చెరువులు కాదేది కబ్జాకు అనర్హం అన్నట్లు సాగుతోంది ఆక్రమణల పర్వం. ఇందులో ఏ ఒక్క రాజకీయ పార్టీనో.. నేతనో నిందించాల్సిన అవసరం లేదు. అందిన కాడికి.. అవకాశం ఉన్నచోట దోచుకుంటున్నారు. ఇందులో ఒకటి అరా మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే వందల ఎకరాలు ప్రభుత్వ భూములు కళ్ళముందే మాయమయ్యాయి. రికార్డులు తారుమారయ్యాయి. జిల్లా కేంద్రం మొదలు మారుమూల గ్రామం వరకు ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలు సాగుతూనే ఉన్నాయి. ఇందులో కడప నగర సమీపంలోని చింతకొమ్మదిన్నె మండలంలో భూకబ్జాలకు అంతే లేకుండా పోయింది. తప్పుడు పత్రాలతో వందల కోట్ల విలువైన భూములను కబ్జా చేశారు. దీనిపై గత కొంత కాలంగా పెద్ద ఎత్తున దూమారం రేగుతోంది. ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశాలతో స్థానిక తాహశీల్దార్ నాగేశ్వరరావు భూకబ్జాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వ భూములను పరిరక్షిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా మండలంలోని మామిళ్ళపల్లె పరిధిలోని 29.46 ఎకరాలను కబ్జా నుంచి కాపాడి స్వాధీనంలోకి తీసుకున్నారు. 2లో

పులివెందుల ప్రాంతంలో సాగునీరు అందక

## రైతులు ఇబ్బందులు



వార్త 2వ పేజీలో

## బ్రిడ్జిలను నిర్మించి మాట నిలబెట్టుకుంటాం

4లో



## అమరజీవి పొట్టి శ్రీరాములు అమరావతిలో స్థలం కేటాయింపు పట్ల ఆర్యవైశ్యులు హర్షం..

4లో



# రీసర్వే.. పక్కాగా చేయాలి



ఇంచార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్

రెవెన్యూ సమస్యల పై సమీక్షించిన సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్క ప్రభాకర్ రెడ్డి

**కడప ప్రతినిధి-మేజర్‌న్యూస్:** జిల్లాలో భూ రీసర్వేను పక్కాగా నిర్వహించాలని మండల, గ్రామస్థాయిలో తహసిల్దార్లు సర్వేయర్లు, వీఆర్వోలను ఇంచార్జి కలెక్టర్ మరియు జేసీ అదితి సింగ్ ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై అదనపు సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్కల ప్రభాకర్ రెడ్డితో అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యల వల్ల ఏ ఒక్కరు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలకు అనర్హులు కాకూడదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్క ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, ...మిగతా 2పేజీలో

గండికోట సంఘటన స్థలాన్ని పరిశీలించిన

# కర్నూల్ రేంజ్ డీఐజీ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు మండల పరిధిలో గండికోట ప్రాంతంలో మైనర్ విద్యార్థిని వైష్ణవి హత్యకు సంబంధించి మిస్టరీని ఛేదించేందుకు కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎర్రగుంట్ల మండలం హనుమను గుత్తి గ్రామానికి చెందిన వైష్ణవి పొద్దుటూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతోంది. సోమవారం కాలేజీకి అని చెప్పి తన ప్రియుడు లోకేష్‌తో కలిసి గండికోటకు వెళ్ళింది. అనంతరం లోకేష్ ఒక్కడే తిరిగి వస్తున్న సి.సి. ఫుటేజ్‌ను పోలీసులు గమనించారు. అంతకన్నా ముందు మైనర్ విద్యార్థిని వైష్ణవి అదృశ్యంపై పొద్దుటూరు పోలీస్ స్టేషన్లో వైష్ణవి ...మిగతా 2పేజీలో

మోసపూరిత హామీలతో చంద్రబాబు

# గద్దెనెక్కాడు

జమ్మలమడుగులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ

ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎన్నికలలో మోసపూరిత హామీలను ప్రజలకు చెప్పి అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను తుంగలో తొక్కారని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విమర్శించారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మైలవరం మండలం సంబంధించిన ...మిగతా 2పేజీలో

# భూకబ్జాలపై కొరడా!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని చింతకొమ్మదిన్నె మండల పరిధిలో వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కొంత మంది నేతలు భూములను కబ్జా చేయడంతో పాటు తప్పుడు రికార్డులతో సాగు చేస్తున్నారు. వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి వంటివారు అటవీ భూములను సైతం కబ్జా చేసి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ భూములపై దుమారం రేగింది. సజ్జల కుటుంబ సభ్యుల భూఆక్రమణలపై ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీనిపై విచారించి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో జిల్లా అధికారులు సీకే దిన్నె మండల పరిధిలోని మద్దిమడుగు ప్రాంతంలో సర్వే నిర్వహించి 52 ఎకరాలు ఆక్రమించినట్లు నిర్ధారించి ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని మామిళ్ళపల్లె రెవెన్యూ గ్రామ పరిధిలో కూడా పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగినట్లు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు పలువురు బాధితులు ఫిర్యాదులు చేశారు. నేటిదినపత్రిక సూర్యతో పాటు మీడియా లోనూ పెద్దఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ పూర్తిస్థాయి విచారణ చేయాలని సూచించారు. దీంతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచనలతో రంగంలోకి దిగిన చింతకొమ్మదిన్నె తాహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు భూఅక్రమణలు జరిగినట్లు నిర్ధారించి బుధవారం 29.46 ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు. చింతకొమ్మదిన్నె మండలము, మామిళ్లపల్లె గ్రామములోని సర్వే నెం.727, 738/1, 738/3 , 739/1, 740/1, 740/3 , 749, 748/2 నంబర్‌లలో ప్రభుత్వభూమి ఆక్రమణకు గురైనట్లు నిర్ధారణకు వచ్చారు. తాహసీల్దార్ నాగేశ్వరరావు తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం మామిళ్లపల్లె గ్రామము సర్వే నెం.727 పూర్తి విస్తీర్ణం 308.18 ఎకరములుకాగా, అందులో 4, 5 కాలము(లెటర్)లలో ప్రభుత్వ పోరంబోకుగా, 16 వ కాలములో చుక్కల భూమిగా నమోదై ఉంది. 17 వ కాలములో కొండగా నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. చింతకొమ్మదిన్నె మండలము, బుగ్గలపల్లె పరిధిలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన గుత్తిరెడ్డి ఆదినారాయణ రెడ్డి ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో మామిళ్లపల్లె గ్రామ పొలం సర్వే నెం.738/1లో 1.55 ఎకరములు, 738/3లో 2.68 ఎకరములు, 739/1లో 3.16 ఎకరములు, 740/1లో 4.66 ఎకరములు, 740/3లో 0.02 ఎకరములు, 749లో 9.31 ఎకరములు, 748/2లో 2.28 ఎకరములు, 727 లో 4.75 ఎకరములు కలిపి మొత్తం 29.46 ఎకరముల ప్రభుత్వభూమిని ఆక్రమించి మామిడి చెట్లు, జామ చెట్లు, దానిమ్మ చెట్లు, నిమ్మ చెట్లు సాగు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ఈ అక్రమణలకు సంబంధించి గుత్తిరెడ్డి ఆదినారాయణ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం, 1905 సెక్షన్-7 ననుసరించి నోటీసులను జారీ చేయడమైనది. కానీ ఈ నోటీసులకు ఎటువంటి వివరణ అందలేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. దీంతో ఈనెల 14న రెవెన్యూ చింతకొమ్మదిన్నె తాహసీల్దార్ నాగేశ్వరరావు తమ సిబ్బందితో వెళ్ళి ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 29.46 ఎకరముల ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ భూమి విలువ రూ.కోట్లలో ఉంటుంది. ప్రస్తుతం చింతకొమ్మదిన్నె రెవెన్యూ అధికారుల తీరు చర్చనీయాంశంగా మారింది. మండలంలోని ఇతర ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భూముల పట్ల కూడా అధికారులు ఇదే దూకుడుతో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

## రీసర్వే పక్కాగా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.ప్రజలు రెవెన్యూ సమస్యల వల్ల ఇబ్బందులు పడకుండా తహసిల్దారులు అగ్రికల్చర్ ఆఫీసర్లతో తో ప్రతి రోజు సమన్వయం చేసుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిష్కరించాలన్నారు. వ్యవసాయ అధికారులు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అలాగే జాయింట్ ఎల్పీఎం సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆర్టీవోలు, జాయింట్ కలెక్టర్లు ఈ అంశాలపై మోనిటరింగ్ చేయాలన్నారు. 13 నోటిఫికేషన్, డిఎల్ఆర్, ఎఫ్‌పిఓఎల్ఆర్‌లను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలు ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా చూడాలన్నారు.జిల్లాలో ఫేజ్ 1 లో ఉన్న భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా ఈ నెలాఖరి లోపల పూర్తి చేయాలన్నారు. భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ రికార్డులను ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.ఇందుకు ఆయా తహసీల్దార్, విఆర్ఓలు భాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి తప్పనిసరిగా వ్యవసాయ అధికారులు ఆధార్ అప్డేషన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ,జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,రెవెన్యూ అధికారులు, సర్వే ల్యాండ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొనగా, వీసీలో తహసిల్దారులు, సర్వేయర్లు వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు.

## గండికోట సంఘటన స్థలాన్ని పరిశీలించిన కర్నూల్ రేంజ్ డీఐజీ

(మొదటి పేజీ తరువాయి)



ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. బంధువులు ఈ తరుణములోనే గండికోట ప్రాంతంలో విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. వెంటనే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బృందం గండికోట ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ వైష్ణవి హత్య గావింపబడినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులు విచారణ ముమ్మరం చేసి మిస్టరీ చేసిన దిశగా చర్యలు చేపట్టారు. బుధవారం కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్ కుమార్ గండికోట ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మైనర్ విద్యార్థిని వైష్ణవి ముళ్లపదల్లో పడి ఉన్న సంఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే ఈ కేసు కు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన మీడియా ద్వారా తెలియజేశారు. వైష్ణవి అత్యాచారం కావింపబడలేదని వైద్యులు తెలియజేశారు. ఈ కేసును అన్ని విధాలుగా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని నిందితులను వదిలిపెట్టే ప్రశక్తి లేదని ఆయన తెలియజేశారు.

# మోసపూరిత హామీలతో చంద్రబాబు గద్దెనెక్కాడు

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలను ఎలా మోసం చేసారో మన గౌరవ పార్టి అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు క్లుప్తంగా వివరించిన సన్నివేశాన్ని ఆడియో రూపంలో నాయకులకు వినిపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో తప్పుడు హామీలతో ఇంటి ఇంటికి తిరిగి ఇచ్చిన బాండ్లు పత్రాలను మరియు చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ జగన్ లాంచ్ చేసిన స్కానర్‌ను చూపిస్తు ప్రజల పక్షాన పోరాడుతూ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు చెప్పిన తప్పుడు హామీలను ప్రజలకు వివరించేందుకు సిద్ధంగా ఉండాలని మైలవరం మండల నాయకులకు,కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకుడు గిరిధర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు




# పులివెందుల ప్రాంతంలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు

### ఇరిగేషన్ అధికారులతో చెరువులకు నీటిని పంపిణీ చేసే విషయంపై చర్చ ఎంపీ

### మోటార్లను ట్రాన్స్ఫార్మర్లు మేమే బాగు చేయిస్తాం - చెరువులకు నీరు త్వరగా వచ్చేటట్లు చూడండి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్ల చెరువు వేముల మండలంలోని భూమయ్య పల్లె నీటిని వెంటనే అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన పులివెందుల పట్టణంలోని అంబక పల్లి రోడ్డులో ఉన్న ఇరిగేషన్ అధికారులతో చెరువులకు నీటిని పంపిణీ చేసే విషయంపై చర్చించారు. మన ప్రాంతంలోని నీటి ప్రాజెక్టులు శ్రీశైలం పైడిపాలెం చిత్రావతి ప్రాజెక్టులు నీటితో కలకలాడుతున్నప్పటికీ పులివెందుల ప్రాంతంలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు రైతులకు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు మీరు అందించే విషయంలో రాజకీయాలు పక్కనపెట్టి అధికారులు పనిచేయాలన్నారు. మోటార్లను ట్రాన్స్ఫార్మర్లు మేమే బాగు చేయిస్తాం ఎర్రబల్ల చెరువు భూమయ్య గారి పల్లె చెరువుకు త్వరగా నీరు వచ్చేటట్లు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పైడిపాలెం శ్రీశైలం పివిసి ప్రాజెక్టులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ సాగునీటిని ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు పులివెందుల ప్రాంత ఆర్టికల్చర్ పెట్టింది పేరు అని అలాంటిది ప్రస్తుతం సాగు చేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు ముఖ్యంగా ఎర్రబెల్లి చెరువు భూమిగారి పల్లె చెరువులు నీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు బోరుబావులు తవ్వడానికి సిద్ధమవుతున్నారు దీనివల్ల సుమారు 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు అధికారులకు గత రెండు నెలల నుంచి చెబుతున్నప్పటికీ వారు స్పందించడం లేదన్నారు మోటర్లు కాలిపోవడం వల్ల అన్నిటిని పంపిణీ చేయలేదని అధికారులు చెబుతున్నారు అన్నారు మోటర్లు తామే రిపేర్ చేయిస్తామని ట్రాన్స్ఫార్మర్లు కూడా రిపేర్ చేయిస్తామని అధికారులు వెంటనే ఏర్పాటు చేసి చెరువులకు నీళ్లు వచ్చేటట్లు చూడాలన్నారు పులివెందుల ప్రాంత రైతులు నీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు స్వార్థ ప్రయోజనాల తప్ప ప్రజల బాగోవులను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం కోసం చెరువులను నీటితో నింపాలన్నారు. మోటార్లను ట్రాన్స్ఫార్మర్లు మేమే బాగు చేయిస్తామని త్వరగా పనులు పూర్తి చేసి చేయాలని సంబంధిత జేఈ చైతన్య రెడ్డి జ్యోతిలతో ఎంపీవై సాయినాథరెడ్డి చర్చించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బలరాంరెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ రసూల్ బాబురెడ్డి. బైపీ రెడ్డి హాల్ గంగాధర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నాసిరకంగా రోడ్డు నిర్మాణ పనులు



**పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న నాలుగు లైన్ల రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం వేస్తున్న సిమెంట్ రోడ్డు ఆర్.అండ్ బి అధికారులపర్యవేక్షణ లోపంతో, కాంట్రాక్టర్లు సిమెంటు రోడ్డు నాసిరకంగా వేస్తే ఎన్నాళ్ళుఉంటుందని ఆల్ ఇండియా మానవ హక్కుల సంఘం కార్యదర్శిఫణిరావు,రాఘవ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సిమెంట్ రోడ్డు నిర్మాణ పను లు ఒక ప్రక్క జరుగుతుంటే మరొక ప్రక్క రోడ్డు నెర్రెలు చీలుతుందని వారు వాపోయారు.ఆర్ అండ్ బి అధికారులు నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ ఆ దరిదాపుల్లో ఎక్కడ కనిపించడం లేదని, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నాణ్యతప్రమాణాలువిస్మరించి నాసిరకంగా వేస్తున్నారని తెలిపారు. రోడ్డుకు తగినంత నీరు పోసి క్యూరింగ్ చేయడం లేదని వారుతెలిపారు.ఈ రోడ్డు మార్గాన రాజధానికి, పుణ్యక్షేత్రాలకు ప్రతిరోజు ఎన్నోవాహనాలు వెళుతుంటాయి అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు వేయాలని కోరారు.

## హనుమనుగుత్తిలో విషాదఛాయలు

### కన్నీటి పరమమైన హనుమనుగుత్తి గ్రామం
### స్వగ్రామంలోనే మృతురాలు వైష్ణవి అంత్యక్రియలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని హనుమాను గుత్తి గ్రామంలో విషాదఛాయలు వెన్నంటాయి. మృతురాలు వైష్ణవి అంత్యక్రియలు బుధవారం హనుమానుగుత్తి గ్రామంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జన సందోహం తో కన్నీటి పర్వం మధ్య వైష్ణవి అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ దేవి గుడి నారాయణరెడ్డి హనుమను గుత్తి గ్రామంలో పర్యటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గండికోటలో వైష్ణవి హత్య జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ హత్య వెనుక సమీప బంధువు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలియజేశారు. వైష్ణవి హత్య కేసును పోలీసులు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఛేదిస్తున్నారు. గండికోట ప్రాంతాన్ని కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్ ఈ కేసు కు సంబంధించి వివరాలు పై కీలకమైన వాక్యాలు చేశారు. వైష్ణవి హత్య వెనుక ఆమె సమీప బంధువు ఉన్నట్లు ఆయన వ్యక్తం చేశారు. వైష్ణవి హత్య విన్న వార్త హనుమనుగుత్తి గ్రామంలో కన్నీటి పరమమై విషాదఛాయలు నేరుకున్నాయి. అయ్యో.. పాపం అంటూ గ్రామ ప్రజలు బోరున విలపించారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన జిల్లా జడ్పీ చైర్మన్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కడప జిల్లా పరిషత్ చైర్మన్ , బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి ముత్యాల రామ గోవిందరెడ్డి వారి తనయుడు యువ నాయకులు ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరి వెంట చౌదరి వారి పల్లె సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్ రెడ్డి, చాపాడు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు రవిశంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన తులసి రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గత కొద్ది రోజులుగా చేస్తున్న సమ్మెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, 2024 లో ప్రొద్దుటూరు కాంగ్రెస్ అభ్యర్థి పూల నజీర్, 2024 లో జమ్మలమడుగు కాంగ్రెస్ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ, ప్రొద్దుటూరు మాజీ పట్టణ అధ్యక్షుడు జిలానీ భాషా తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మంచినీటి సరఫరా చేసే పంప్ ఆపరేటర్లు, బోర్ మెకానిక్ లు, వీధి లైట్లు వేసేవారు, డ్రైవర్లు, ప్లంబర్లు, ఫిట్టర్లు, తదితర ఇంజనీరింగ్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది నెలకు 15000 అతి తక్కువ జీతంతో జీవిస్తున్నారని, గత 7 సంవత్సరాలుగా జీతం పెంచలేదని ఆవేదన వెలిబుచ్చారు. జీఓ ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం జీతం రూ 21000,రూ 24500 కు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 75000 రిటైర్ మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, ఎక్స్ గ్రేషియో 5 లక్షల నుండి 7 లక్షలకు పేంచాలని, దహన సంస్కారాల కు ఇచ్చే మొత్తం రూ 15 వేల నుండి రూ20 వేలకు పెంచాలని, వయో పరిమితి 62ఏళ్ళకు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం కోవిడ్ కార్మికుల సమస్యలపైన పైన తులసి రెడ్డి ఆధ్వర్యం లో కోవిడ్ కార్మికులు,సి. ఐ.టి.యు నాయకులు మున్సిపల్ కమిషనర్ రామ చంద్రా రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి తీసుకు పోతామని కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యం, సి. ఐ.టి.యు జిల్లా కార్య దర్శి సత్యనారాయణ, విజయ్ కుమార్, చంటి, సాల్మన్, గంగాధర రెడ్డి, భాస్కర్, శివ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో బుధవారం మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో కడప న్యాయ సేవా సదన్ నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు అక్కడనుండి న్యాయ సేవా సదన్ వరకు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మధ్యవర్తిత్వము ప్రాముఖ్యతను తెలియజేశారు, మధ్యవర్తిత్వం అంటే నైపుణ్యంతో కక్షిదారుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియ, మధ్యవర్తి కక్షిదారులకు తమ సమస్యలను తానే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రక్రియ, అన్నారు మధ్యవర్తి అంగీకార పత్రంలో షరతులను కచ్చిదారులకు వివరించి ఖరారు చేసే ఒప్పంద పత్రాన్ని తయారుచేస్తారు, ఇది పూర్తిగా ఆంతరంగికమైన నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు అంటూ ఏమీ ఉండవని వారు తెలిపారు, సంవత్సరం పొడవునా చేసుకునే ప్రక్రియ, మొదలగు అంశాలను వివరించారు. మధ్యవర్తిత్వంపై వన్ కే వాక్ లో గౌరవ నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి గరికపాటి దీన బాబు, గౌరవ ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి యెన్.శాంతి, ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రమేష్ కుమార్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి.సి.ఆసిఫా సుల్తానా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి కే.భార్గవి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర్ వెంకటప్రసాద్, మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.విజయలక్ష్మి, కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ రాఘవరెడ్డి, బార్ అసోసియేషన్ సెక్రెటరీ చంద్రవదన, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, ప్యానల్ న్యాయవాదులు, మధ్యవర్తిత్వ న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, బసిరెడ్డి మరియు బసవ రామ తారక లా కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రొఫెసర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.




## జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు ఫైర్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక కడప పట్టణం నందు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం బిజెపి పార్టీ కన్వీనర్ కొండయ్య రామోజీ ఇమ్మానుయేల్ పై అనుచిత వ్యాక్యాలు చేశారు. ఈ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి మీకు ఏమైనా హక్కు ఉందా అని ప్రశ్నిస్తున్నాము. ఏదైనా ఉంటే బహిరంగంగా చర్చిద్దాం రండి. రామోజీ ఇమ్మానియేల్ అనే వ్యక్తి నిబద్ధత కలిగిన వ్యక్తి అని హర్షాన్ని వ్యక్తపరిచారు. ఎటువంటి రాజకీయ పార్టీ చెప్పుకుంటా తిరిగేవాడు కాదు. ఇటువంటి నాయకుని పేరు చెప్పుకుంటా తిరిగేవాడు కాదు.మా దళిత బిడ్డలను ప్రతి ఒక్కరిని కించపరిచి మాట్లాడుతే సహించే ప్రసక్తి లేదని మండిపడ్డారు. ప్రశ్నించడం మా హక్కు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన ప్రకారం పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని ఆయన గుర్తుకు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలపై రామోజీ ఇమ్మానియేల్ వర్గం అసలు భయపడదు అంటూ బిజెపి కొండయ్య చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోనీ మా పను చెప్పాలని మండిపడ్డారు. లేదంటే చిట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామోజీ ఇమ్మానుయేల్ కి ప్రాణహాని ఉంది ఆయనకు ఏదైనా జరిగితే జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య, ఉపాధ్యాయురాలు శైలజ రెడ్డి, మరి కొంతమంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపాక వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లి కట్ల సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వై పెద్దబాబు పాల్గొన్నారు.

## గండి శ్రావణమాస ఉత్సవాలపై సమీక్ష సమావేశం



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** గండి క్షేత్రంలో శ్రావణమాసంలో నిర్వహించే శ్రీ వీరాంజనేయ స్వామి వారి శ్రావణమాస మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గండి క్షేత్రంలోని దేవస్థాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రావణమాస మహోత్సవాల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, భక్తుల సౌకర్యార్థం చేయవలసిన ఏర్పాట్ల గురించి ఆలయ పాలకమండలి ఛైర్మన్ కావలి కృష్ణతేజ,ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి,ఉప ప్రధాన అర్చకులు రాజా స్వాములు వివిధ శాఖలకు చెందిన అధికారులతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. శ్రావణమాసంలో స్వామివారి దర్శనార్థం వేల సంఖ్యలో భక్తులు పోటెత్తుత్తారని తెలిపారు. స్వామివారి ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. రెవెన్యూ,పోలీస్,వైద్య,విద్యుత్, పంచాయతీ రాజ్,ఫైర్ మరియు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఆర్కే వ్యాలీ సీఐ,చక్రాయపేట తహసిల్దార్, ఆలయ ప్రధాన అర్చకులు,ఉప ప్రధాన ఆర్చకులు,ఆలయ ఛైర్మన్, పాలకమండలి సభ్యులు, మాజీ ఛైర్మన్లు,ఆలయ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి
### ఏ పీ.జీ.బీ. ఫీల్డ్ ఆఫీసర్ దీమత్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం బ్యాంక్ ల ద్వారా అనేక పథకాలను అందిస్తోందని పెండ్లిమర్రి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ దీమత్ అన్నారు. మండల పరిదిలోని గంగనపల్లిలో విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ప్రధానమంత్రి సురక్ష బీమ, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన, ప్రధాన మంత్రి జన్ధన్ యోజన గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్ యన్. ఓబులేసు మాట్లాడుతూ 50 సంవత్సరాలు లోపు వారు 436 రూపాయలు చెల్లిస్తే సాధారణ బీమా 2 లక్షలు పొందవచ్చని, అలాగే ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు చెల్లించడం వల్ల 2 లక్షలు ప్రమాద బీమా పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సీసీ గంగిరెడ్డి ,బ్యాంక్ మిత్ర పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేస్తా

## దువ్వూరు టౌన్ 22వ బూత్ నందు సుపరిపాలనలో తొలిఅడుగు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం అభివృద్ధికి కృషి చేస్తానని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరులోని 22వ బూతు నందు పరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.ఇంటింటి పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించమని ఆదేశించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, దువ్వూరు మండలం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అవ్వ తాతలకు పెన్షన్లు 4000, 6000 రూపాయలు అందిస్తున్నామన్నారు. ఎంతమంది విద్యార్థులు ఉన్న తల్లికి వందనం 13000 రూపాయలు ఇచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 విజన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రపంచ పటంలో నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు మేకల శ్రీనివాసులు యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ టిడిపి కన్వీనర్ పాపినేని రాంబాబు, దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు తాహిర్ హుస్సేన్, బందే ఖాన్, అందే శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య నాయుడు,మైదుకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆశీర్వాదం, రమణయ్య యాదవ్, టిడిపి నాయకులు పంగా సుబ్బరా యుడు, గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, శెట్టి నాగరాజు యాదవ్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ముద్దాయిలకు శిక్ష



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలోని సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరం డిసెంబర్ 29వ తేదీన జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల పై హత్యా యత్నం కేసులో ఇద్దరు ముద్దాయిలకు 2 సంవత్సరాల 6 నెలలు జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ ఎఎస్‌జె కోర్ట్ బద్వేల్ వై.జె.జడ్జి ప్రద్మశ్రీ బుధవారం కోర్ట్ తీర్పు ఇచ్చారు.

**శిక్ష పడ్డ ముద్దాయిల వివరాలు:**

రాజోలి మల్లికార్జున (29) తండ్రి నాగ సుబ్బయ్య, రాజోలి రత్నమ్మ(47) భర్త నాగ సుబ్బయ్య, వీరిద్దరూ చదవటం మండలం లింగంపల్లి కు చెందిన వారని తెలిపారు, ఈ కేసులో నేరస్తు లకు శిక్ష పడేవిధంగా సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు అమరావతిలో స్థలం కేటాయింపు పట్ల

# ఆర్య వైశ్యులు హర్షం

### ఆర్యవైశ్యుల మనోభావాలను నిలబెట్టిన కూటమి ప్రభుత్వం...!

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన - బద్వేలు ఆర్యవైశ్యులు..

### అమరజీవి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య నాయకులు ప్రముఖులు..



**బద్వేల్ మేజర్‌న్యూస్..** అమరజీవి పొట్టి శ్రీరాములు ఖ్యాతి పెంపొందించేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు లోకేష్ సహకారంతో కూటమి ప్రభుత్వం అమరావతిలో శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కి స్థలం కేటాయింపు పట్ల బద్వేల్‌ఆర్య వైశ్యులుహర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతూ బాణాసంచా కాల్చారు.ఆర్యవైశ్యుల మనోభావాలను నిలబెట్టిన కూటమి ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలియజేసిన బద్వేలు ఆర్యవైశ్యులుసిద్ధవటం రోడ్ లో ఉన్న అమరజీవి కాంస్య విగ్రహానికి ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షుడు కే.వి సుబ్బారావు ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య పలువురు ఆర్యవైశ్య నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం ప్రెసిడెంట్ కె వి సుబ్బారావు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సహకారంతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు స్థలం కేటాయించడం పట్ల ఆర్యవైశ్యలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరజీవి త్యాగానికి ప్రత్యేకగా అమరావతిలో స్థలం కేటాయించడం పట్ల రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక గుర్తింపు లభించింది అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి పట్టించుకున్న నాయకుడే లేరని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేకంగా అమరజీవి త్యాగాన్ని గుర్తించి స్థలాన్ని కేటాయించడం పట్ల తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు ప్రత్యేక స్థానం కల్పించినట్లు అయినదన్నారు . అదేవిధంగా ఎన్నికలలో హామీలో భాగంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టే విధంగా జీవో ఇవ్వడం వలన పర్యవేషులకు సమత సముచిత ఏర్పడినట్లు అయినదని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్‌తో పాటు పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి,మంత్రి లోకేష్‌లు ఆర్యవైశ్యులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనముకు 6, ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను కూడా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దుందే రాకేష్‌కు అందజేయడం సంతోషకరమన్నారు, స్మృతి వనం పెట్టే ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా బాసుల్లడానికి కూడా ప్రభుత్వం చేసిన ఇంతటి మహాత్మారాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు, అలాగే పొట్టి శ్రీరాములు ట్రస్ట్ కు స్థలం కేటాయించి 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని స్మృతి వనం ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్యులు అందరు కూడా కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, సెక్రటరీ కొలి శెట్టి నాగరాజ, మునగా చలమయ్య, దర్శి వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి చంద్ర శేఖర్, సగల సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) సముద్రాల పుల్లయ్య, మెంటా వెంకట నాగేంద్ర, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, మదల్లపల్లె శేఖర్, ప్రభాకర్ చిన్ని సురేష్ బాబు పత్తి రాజా గారి శ్రీనివాసులు దస్తవేముల నాగ మహేష్ గురుమూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు ఫైర్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక కడప పట్టణం నందు రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్ల పాక వినోద్ కుమార్ మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం బిజెపి పార్టీ కన్వీనర్ కొండయ్య రామోజీ ఇమ్మానుయేల్ పై అనుచిత వ్యాక్యాలు చేశారు. ఈ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి మీకు ఏమైనా హక్కు ఉందా అని ప్రశ్నిస్తున్నాము. ఏదైనా ఉంటే బహిరంగంగా చర్చిద్దాం రండి. రామోజీ ఇమ్మానియేల్ అనే వ్యక్తి నిబద్ధత కలిగిన వ్యక్తి అని హర్షాన్ని వ్యక్తపరిచారు. ఎటువంటి రాజకీయ పార్టీ చెప్పుకుంటా తిరిగేవాడు కాదు. ఇటువంటి నాయకుని పేరు చెప్పుకుంటా తిరిగేవాడు కాదు.మా దళిత బిడ్డలను ప్రతి ఒక్కరిని కించపరిచి మాట్లాడుతే సహించే ప్రసక్తి లేదని మండిపడ్డారు. ప్రశ్నించడం మా హక్కు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన ప్రకారం పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని ఆయన గుర్తుకు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలపై రామోజీ ఇమ్మానియేల్ వర్గం అసలు భయపడదు అంటూ బిజెపి కొండయ్య చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోనీ మా పను చెప్పాలని మండిపడ్డారు. లేదంటే చిట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామోజీ ఇమ్మానుయేల్ కి ప్రాణహాని ఉంది ఆయనకు ఏదైనా జరిగితే జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య, ఉపాధ్యాయురాలు శైలజ రెడ్డి, మరి కొంతమంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర అధ్యక్షులు తాళ్ల పాక వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెండ్లి కట్ల సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వై పెద్దబాబు పాల్గొన్నారు.

# బ్రిడ్జిలను నిర్మించి మాట నిలబెట్టుకుంటాం

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం షామీ రియా బ్రిడ్జి, లా కాలేజీ బ్రిడ్జిలు పూర్తిచేసి, మాట నిలబెట్టుకుంటామని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి స్థల పరిశీలన, నిర్మాణానికి అవసరమయ్యే ప్రణాళికలను హైదరాబాదు నుండి విచ్చేసిన ఇంజనీరింగ్ నిపుణులతో కలిసి బుధవారం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ఇచ్చిన హామీని, బిజీగా నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి, పూర్తి చేస్తామన్నారు. ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ బ్రిడ్జిల నిర్మాణాలతో సమస్య సమసి పోతుందని చెప్పారు. ప్రతిపక్షాలు ఏవేవో మాట్లాడుతున్నాయని, వారి మాటలను పట్టించుకోబోమని, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామన్నారు.ఇంజనీర్లతో నిర్మాణ మ్యాపు పరిశీలిస్తున్న శ్రీనివాసరెడ్డి.



# విద్యార్థిని వైష్ణవి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి-ఏబీవీపీ అభిలాష్



**కలసపాడు మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కలసపాడు ఆధ్వ ర్యంలో బుధవారం విలేకరుల సమా వేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు లోని గౌతమి జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవి మరణం చాలా బాధాకరం అని అభిలాష్ అన్నారు. మహిళలపై ఇలా అత్యాచారాలు జరుగు తున్న కూడా ప్రభుత్వం నిమ్మకు నీరెక్కనట్లు ఉండడం దారుణం అన్నారు. విద్యార్థిని వైష్ణవి మృతికి కారణమైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి పరిషత్ ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దగా పడ్డ తెలుగు ప్రజల పక్షాన పోరాడుతాం

## ప్రజలను ఎలా మోసం చేయాలో ఎలా దగా చేయాలో చంద్రబాబు తర్వాతే ఎవరైనా.



**పులివెందుల మేజర్‌న్యూస్:** లేనిది కూడా ఉన్నట్లు అబూత కల్పన చేయగల మాయాజాలుడు చంద్రబాబు.- కూటమి ప్రభుత్వంలో ఆడబిడ్డలకేది రక్షణ.- రాష్ట్రం అభివృద్ధిలో మరో పదేళ్లు వెనక్కి. ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలు చేసిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం పులివెందుల కాంగ్రెస్ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయా వచనం చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేసారన్నారు. రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం ఇంతవరకు అందలేదన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగ చేశారన్నారు. 18 ఏళ్ల నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు 1500 వందలు ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు..!ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అచంచలమైన విశ్వాసంతో రాహుల్ గాంధీ కోసం షర్మిలమ్మ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుంది అనే విషయాన్ని బలంగా నమ్మారు కాబట్టి. ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రతిసారి ప్రజలను దగా చేస్తున్న ముఖ్య మంత్రి బహుశా చంద్ర బాబు ఒక్కరే. పంటలకు నీళ్లు ఎలా ఇయ్యాలనో, రైతులకు మంచి ప్రోత్సా హకాలు ఇవ్వా లనో, ప్రజల కు ఇంకా మంచి పనులు ఏమి చేయాలో ఆలోచన చేయాలి తప్ప ఎంత సేపు పక్క నోళ్ళ ను ఎలా ఇబ్బంది పెట్టాలి, ఇతర పార్టీ నాయ కులను ఎలా ఇబ్బంది పెట్టాలి అని ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథ కాలకు పేర్లు మార్చు కొని ఈ పథకాలను అమలు పరచా మని ఈ పథకాలు నా కొడుకు ఆలోచనతో తీసుకొచ్చాము అని ఏమాత్రం సంకోచం లేకుండా నిస్సిగ్గుగా చెప్పుకునే స్థాయికి మీరు దిగజారిన తీరు చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తాము అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి దేశ చరిత్రలోనే చంద్రబాబు ఒక్కరే. మంచి విద్యనందిస్తాం మంచి వైద్యాన్ని అందిస్తాం అని చెప్పే నాయకులను చూశాను కానీ ఈ రకంగా తాగి మీ ఆరోగ్యాలు పాడు చేసుకోండి అని చెప్పే ముఖ్యమంత్రి దొరకడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు.

# చిలంకూరు గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం..



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి మాట్లాడుతూ 80% రాయితీ తో పురుగు మందులు పిచికారీ చేసే డ్రోన్స్ అందచేస్తున్నట్లు తెలిపారు. వీటి కొరకు ఆసక్తి కలిగిన అర్హత వున్న రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో సంప్రదించలసిందిగా కోరారు. ప్రత్తి, మినుము పంటలలో వచ్చే తెగుళ్ల గురించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం పశువైద్య అధికారి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పశువులలో వచ్చే వ్యాధులు మరియు వాటి నివారణ చర్యల మీద అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాడి రైతులకు పశువులకి అవసరమైన మినీ గోకులం షెడ్డు నిర్మించు కోవడానికి 90 % రాయితీని, కోళ్లు మరియు గొర్రెల షెడ్డు నిర్మించు కోవడానికి 70% రాయితీని అందచేస్తున్నట్లు తెలిపారు అలాగే పశువులకు అవసరమైన భీమా చేసుకోవడానికి 85%రాయితీని అందచేస్తున్నట్లు వివరించారు. మరిన్ని వివరాల కోసం దగ్గర లోని పశువైద్య అధికారులను సంప్రదించ వలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు

# దాతలచే విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

## దాతల సహకారం అభినందనీయం.



**కలసపాడు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన దాతలు దేవసాని మోహన్ రెడ్డి,బొంతా రమణయ్యలు అభినందనీయులని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రధానో పాధ్యాయుడు ఎన్. ప్రసాదరెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం తెల్లపాడులోని జిల్లాపరిషత్ హైస్కూల్ నందు గ్రామ యువకులు మోహన్ రెడ్డి,రమణయ్యల దాతృత్వంతో జరిగిన సైకిళ్లు మరియు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమంలో రమణారెడ్డి,ప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల పునర్విభజన ప్రక్రియలో భాగంగా హైస్కూల్ గా అప్ గ్రేడ్ చెందిన తెల్లపాడు పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఒక సదుద్దేశ్యంతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత దూరంలో ఉన్న కొండపేట గ్రామ విద్యార్థుల సౌకర్యార్థం 25 వేల విలువైన మూడు సైకిళ్లు మరియు ఆట వస్తువులు అందజేయడం అభినందనీ యమన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువత బడిని గుడిగా భావించి అభివృద్ధికి సహకరించాలన్నారు. తరగతి గదుల కొరత ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సంధర్భంగా దాతలు మోహన్ రెడ్డి,రమణయ్యలు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతా సుబ్బయ్య,మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,గూడపురెడ్డి రామ్మోహన్ రెడ్డి,శిరిగిరి నడిపి వెంకటయ్య, సుంకె శ్రీనివాసులు, గుర్రాల రామిరెడ్డి ,గ్రామానికి చెందిన యువకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, శివ,హరి, మహేష్ తదితరులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నరహరిపురంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**చాపాడు మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం చాపాడు మండల పరిధిలోని ఎదురూరు, నరహరిపురం గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకి (ముఖ్యంగా వేరుసెనగ పంట),జిప్సం సబ్సిడీలో అందుబాటులో ఉందని 50 కేజీల బస్తా ధర179 రూపాయలని కావలసిన రైతులు ముందుగానే రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి డిడి తీయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రైతులకు ఎరువులను అన్ని రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అగ్రికల్చరల్ అధికారి దేవి పద్మలత, విఏఏ రాము ఎఫ్ పి వో బయన్న నరహరిపురం రైతులు కృష్ణారెడ్డి, నూర్ మొహమ్మద్,వెదురూరు చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# త్రాగు నీరు కలుషితం పై స్పందించిన ఎంపీడీవో





**కలసపాడు: మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం, ఎగువతంబళ్లపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని దిగువ తంబళ్లపల్లె గ్రామంలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల తాగునీరు కలుషితం అవుతున్నాయని గ్రామస్తులు తెలిపినా గ్రామంలోని ప్రజలకు తాగునీటి మోటర్ సప్లై చేసే పైపు కు లీకేజీ అయ్యి నెలలు గడుస్తున్నా అధికారులు , మరియు ప్రజాప్రతినిధులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు విలేఖరుల దృష్టికి తీసుకు వచ్చారు. సచివాలయం సిబ్బంది పట్టీ పట్టనట్లు వ్యవహరించారని, స్థానిక ప్రజలు వాపోతున్నారు. పత్రికా ప్రతినిధుల దృష్టి కి రావడం వల్ల మా సమస్య ను పరిష్కరించర ని స్థానికులు కోరారు, ఈ విషయం ఎంపీడీవో దృష్టికి రావడంతోవెంటనే స్పందించిన మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ, దిగువ తంబళ్లపల్లె గ్రామానికి వెళ్లి మోటర్ దగ్గర ఉన్న లీకేజీ గుంతలు వెంటనే కూలి వాళ్ళ చేత పుర్చడం జరిగింది ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా ఏ సమస్య వచ్చినా వెంటనే నాకు తెలియపరచగలరని వెంటనే మరమ్మతులు చేపడతామని అన్నారు దిగువతంబల్లపల్లెలో వీధిలైట్ల గురించి లైన్ మాన్ తో మాట్లాడి వీధిలైట్లు తొందరగా మరమ్మత్తులు చేపడతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి ఆయకట్టు చైర్మన్ వెంకట్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయండి

## – వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి – ఉద్యాన అధికారి రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : రైతులు ఆయిల్ ఫామ్ పంటను సాగు చెయ్యండి అని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి, మైదుకూరు ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ లు పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలొ భాగంగా ఉద్యాన అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగు చేయుటకు రైతులకు ఉద్యాన శాఖ మొక్కలు నాటుకొనుటకు 29 వేల రూపాయలు ఒక హెక్టార్ కు, మరియు నాలుగు సంవత్సరాలు పాటు మొక్కల యాజమాన్యం మరియు అంతర పంటలు సాగు చేసుకునేందుకు గాను ఒక్కొక్క సంవత్సంరానికి 10,000 రూపాయలు హెక్టార్ కు సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. రియా కంపెనీ ప్రతినిధి పవన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట సాగు చేసే దానికి రైతులు ముందుకు రావాలని సాగు చేసే పద్ధతులు కంపెనీ వారు దగ్గరుండి యజమాని పద్ధతులు తెలియజేసి రైతులకు పంట పండే దానికి సహకరిస్తారు అని సూచించారు. మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ జొన్న,మొక్కజొన్న, సజ్జ వితనోత్పత్తి చేసే రైతులు తప్పకుండా సదరు కంపెనీలు మరియు ఆర్గనైజర్ నుంచి అగ్రిమెంట్లు తీసుకోవాలని తీసుకున్న తర్వాతే పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు ప్రస్తుతం ఖరీఫ్ పంట కాలానికి పసుపు, ఉల్లి, వరి, మినుము జొన్న,కంది పంటలకు బీమా చేసుకునే సౌకర్యం ఉన్నది కావున రైతులందరూ సాగు చేసిన పంటలకు బీమా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు మాధవిలత మరియు సేంద్రియ వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల వంట వాళ్లకు మరియు ఆయాలకు శిక్షణ కార్యక్రమం



**లింగాల మేజర్‌న్యూస్:–** లింగాల మండలంలోని అన్ని పాఠశాల సిబ్బందికీ బుధవారం సాయంత్రం శిక్షణ కార్యక్రమం ఎంఈఓ 1 బి. రామకృష్ణయ్య మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న సి సి హెచ్, లకు( వంట వాళ్లకు) మరియు ఆయాలకు ఒక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పిల్లలకు వడ్డించే భోజనము నాణ్యతగాను, రుచికరంగాను మరియు ప్రభుత్వం వారు నిర్దేశించిన మెనూ ప్రకారము ఎలా చేయాలి? పిల్లలతో ఎలా మసులుకోవాలి, వారికి ఎలా వడ్డించాలి వంట చేసే ప్రదేశాలను మరియు వంట పాత్రలను ఎంత శుభ్రంగా ఉంచుకోవాలి మరి ముఖ్యంగా ప్రభుత్వం వారు అందజేసిన ఈ జి జి ఎస్, నాణ్యతలో ఎలాంటి ప్రమాణాలు పాటించాలనే, అనేక విషయాలను తెలియజేసి తగు సూచనలు ఇవ్వడం అయినది. ప్రతి పాఠశాలలో కూడా మంచి నాణ్యతతో కూడిన భోజనము వండి వడ్డించేటట్లు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఆయాలకు కూడా పిల్లల యొక్క మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవడంలో, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవడంలో, పాఠశాల పరిసరాలను చక్కగా తీర్చిదిద్దుకోవడంలో తగు సూచనలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే పాఠశాలలో ఉపయోగించే నీటి ట్యాంకులను తరచుగా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ లాంటివి చల్లి పిల్లలకు రక్షిత మంచినీరు అందే విషయంలో మరి జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వం వారు అందజేసిన "మరుగుదొడ్లు మరియు తరగతి గదులను శుభ్రం చేసే మెటీరియల్స్"(బాత్ రూమ్ క్లీనింగ్ మెటీరియల్ )అందజేయడం జరిగింది.అలాగే వారి నుండి వచ్చిన పాఠశాలలలోని అనేక సమస్యలను కూడా నోట్ చేసుకొని తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది అన్ని పాఠశాలల సి సి హెచ్,లు మరియు ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిధులు స్వాహా చేసిన పూర్వ జిల్లా బిసి అధికారి భరత్ కుమార్ రెడ్డి, గురువిరెడ్డిలను విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

## పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గృహంలో మరమ్మతులు చేయకపోయినప్పటికీ పూర్వపు జిల్లా బీసీ అధికారి భరత్ కుమార్ రెడ్డి,నిర్మాణ బాధ్యత అధికారి గురువిరెడ్డి లక్షలాది రూపాయలు నిధులు స్వాహ చేశారని అవినీతికి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి సస్పెండ్ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మరమ్మత్తులు కోసం ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వసతి గృహాలకు నిధులు విడుదల చేశారని, వేంపల్లిలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ బీసీ బాలికల వసతి గృహం మరమ్మతులు చేయకపోయినా కానీ, మరమ్మత్తులు చేసినట్టు పూర్వపు బీసీ జిల్లా సంక్షేమ శాఖ అధికారి భరత్ రెడ్డి మరియు వసతి గృహ నిర్మాణ అధికారి గురువిరెడ్డిలు ఇద్దరు కలిసి బోగస్ బిల్లులు మంజూరు చేసుకొని లక్షలాది రూపాయలు నిధులు స్వాహ చేశారన్నారు. ఈ విషయమై జూన్ 28వ తేదీ నాడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఆన్ లైన్ ద్వారా జిల్లా బిసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదన్నారు. ప్రస్తుత జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులు అవినీతి చేసిన అధికారులకే వారు వత్తాసు పలుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు,పిడియస్ యు జిల్లా నాయకులు మహేష్,దిలీప్‌రెడ్డి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

## సిఐటియు ,ఐద్వా సంఘాలు డిమాండ్ .



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కడప వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు మండలం గండికోట లో 14వ తేదీ జరిగిన బాలిక హత్యకు కారకు లైన వారిని కఠినంగా శిక్షించాలని సిఐటి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, శ్రీని వాసులు రెడ్డి, కోశాధికారి లక్ష్మీదేవి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మలు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా అమ్మాయిలను చంపడం, హత్యా చారాలు చేయడం దారు ణానికి పాల్పడడం పరిపాటిగా జరగడం సరి అయింది కాదన్నారు. ఇలాంటి సంఘ టనలు జరగడం బాధా కరమని తెలిపారు. ప్రొద్దు టూరులో చదువుతున్న అమ్మాయి గండి కోటలో శవమై కనిపించడం బాధాకరమని తెలిపారు. ప్రేమ పేరుతో, పరువు పేరుతో విద్యార్థినిలను చంపడం ఘోరమని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రములో హెూం మినిస్టర్ గారు మహిళవారు అని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్ట కరమన్నారు. రాష్ట్ర హెూమ్ మినిస్టర్ గారు ,చంపిన వారిని కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఏదేమైనా విద్యార్థిని హత్యకు కారకులైన, ఎంతటి వారినైనా విచారించి బాధ్యులపై కఠినంగా శిక్షించాలని కోరారు.

# బుగ్గ వంకపై బ్రిడ్జి నిర్మించకపోతే.. నిరాహార దీక్షకు దిగుతాం

## కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బుగ్గవంకపై బ్రిడ్జి నిర్మించకపోతే నిరాహారదీక్షకు దిగుతామని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా – అధ్యక్షురాలు ఎన్. డి. విజయ జ్యోతి పేర్కొన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బుగ్గవంక బ్రిడ్జిని – పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సౌకర్యా –ర్థం ప్రతిరోజు 50వేల మంది నుంచి 60 వేల మందికి ఉపయోగపడే బ్రిడ్జిల నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున కూటమి ప్రభుత్వాన్ని అడుగుతున్నామని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన, అతి పురాతన బ్రిడ్జిలను కూల్చివేసి ప్రజలకు ఎంతో ఇబ్బంది కలిగించి పునర్నిర్మానం చేస్తామని హామీ ఇచ్చి ఎవరు దాన్ని నిర్మించే దిశగా అడుగులు ముందుకు వేయడం లేదు. ఈ బ్రిడ్జి అతి పురాతన చరిత్ర కలిగినదని, నవాబులు కట్టిన బ్రిడ్జి అని అన్నారు. షామీరియా మసీదు దగ్గర గల కబరస్థాన్లో వంక అవతలి వైపు గల ప్రజలకు సంబంధించి సమాదులు కలవు, ఎవరైనా చనిపోయిన ఎడల వారిని ఈ స్మశానమునకు తీసుకొని వచ్చుటకు చాలా సమస్యగా ఉందన్నారు. రవీందర్ నగర్ లో గల పేద విద్యార్థులు వంక అవతల గల స్కూ ళ్లకు కాలేజీలకు వెళు ్ళటకు వ్యయా ప్రయాసలు పడాల్సి వస్తుందన్నారు. వంక అవతలి ఇవతలి వైపు గల ప్రాం తాలను కలిపే వంతెన ఇదని అన్నారు. వ్యాపా రమే జీవనోపాధిగా నివసించేవారు ఎక్కువ ఇక్కడ వారికి మార్కెట్ తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ బ్రిడ్జి మూలాధారమని అన్నారు. రవీంద్ర నగర్ లోని మరొక బ్రిడ్జి లా కాలేజ్ దగ్గర ఈ బ్రిడ్జి కొల్చారం వల్ల అక్కడి ప్రాంత ప్రజలు చాలా ఇబ్బం దులను ఎదుర్కొం టున్నారు ప్రజలు ఎంతో సౌకర్యవంతంగా ఉన్న సమ యంలో ఈ వంతెనను నిర్మిస్తా మని హామీతో కూల్చివేసి తర్వాత నిమ్మకు నీరు వచ్చినట్లు పట్టించు కోవడం లేదన్నారు దీనిపై బ్రిడ్జిలు నిర్మించక పోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షు రాలు షర్మిలా రెడ్డి తో కలిసి వచ్చి నిరసన దీక్ష చేపట్టి బ్రిడ్జిలు నిర్మించేంతవరకు పోరాటం సాగిస్తామని ఈ కార్యక్రమంలో కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ స్పీక్ పులివెందుల నియోజకవర్గం కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి రాష్ట్ర కార్మిక సంఘం చైర్మన్ పుల్లయ్య 41 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు



# భర్తను చంపిన భార్య



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** :కడప నగరంలో ని ఎర్రముక్కపల్లిలో దారుణం చోటు చేసుకుంది, సుబ్బరాయుడు (32) హత్యకు గురయ్యాడు, భార్య, బావమరిది కిరాతకు లుగా మారి ఈ ఘాతకానికి పాల్ప డ్డారు, నగరంలోని ఎర్రముక్కపల్లి ప్రాంతంలో బాల వికాస్ స్కూల్ వద్ద సుబ్బ రాయుడు భార్య హరిత తో నివాసముంటు ఇద్దరు రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారని వన్ టౌన్ పోలీసులు తెలిపారు, సుబ్బరాయుడు మద్యం తాగి ప్రతి రోజు ఇంటికి వచ్చి భార్యతో గొడవపడేవాడని దీంతో మంగళవారం రాత్రి భార్య భర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని అన్నారు,, ఈ విషయంలో మద్యానికి బానిసైన భర్తను భార్య హరిత బావమరిది హరి ఇద్దరు కలిసి సుబ్బరాయుడుని హత్య చేసి ఉంటారని తెలిసిందని అన్నారు, బుధవారం ఘటనా స్థలానికి చేరుకున్న వన్ టౌన్ సిఐ రామకృష్ణ వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని వారు పేర్కొన్నారు,

# సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన ఎంపిటిసి,సర్పంచ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం లోని గుడిపాడు గ్రామంలో సి సి రోడ్డుకు భూమి పూజ చేసిన ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్, బుధవారం గ్రామ పంచాయితీ నిధులతో గ్రామంలోని అంకాలమ్మ గుడి దగ్గరికి, ముస్లింల ఈద్గా దగ్గర సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ ఎంపీటీసీ సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తు మ్మల చిన్న, వరి కూటి రమణా రెడ్డి, గోపిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపిరెడ్డి గురి విరెడ్డి, మాజీ ఎంపీ టీసీ సభ్యులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఉపాధ్యాయ 2025 అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్ జిల్లాలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు తెలియజేయడమేమనగా భారత ప్రభుత్వం, విద్య శాఖ, న్యూ ఢిల్లీ వారు జాతీయ ఉపాధ్యాయ అవార్డ్సు -2025 నకై అర్హత గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల నమోదునకు 17-07-2025 వ తేదీ వరకు మరియు దరఖాస్తులను సమర్పించుటకు 20-07-2025 వ తేదీ వరకు పొడగించారని పాఠశాల విద్య శాఖా కమీషనర్, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి వారు తెలియజేసారు. కావున జిల్లా నందు పనిచేస్తున్న అర్హత / ఆసక్తి గల ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు అర్హత గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులను నిర్ణీత సమయం లోపల సమర్పించాలని తెలియజేయడమైనది.

# గ్యాంబ్లింగ్ జూదం చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే కఠిన శిక్షలు

## అర్బన్ సీఐ చాంద్ బాషా



**పులివెందుల మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ చాంద్ బాషా తన సిబ్బందితో బుధవారం పులివెందుల టౌన్ లోని రెండు రిక్రియేషన్స్ క్లబ్ లలో గ్యాంబ్లింగ్ ఏమైనా జరుగుతున్నదా రైడ్ చేయడం జరిగింది. వాటిలో భాగంగా రెడ్ నిర్వహించగా అక్కడ ఎలాంటి విశేషములు లేవు లేవని తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలోని క్లబ్బులలో గ్యాంబ్లింగు జూదము వంటి చట్ట వ్యతిరేక పనులు నిర్వహిస్తే కఠిన శిక్షలు తప్పవు అని, చట్టానికి ఎవరు చట్టం కాదు అని, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు అని, క్లబ్బు యజమానులకు పలువురికి సూచనలు సలహాలు అందిస్తూ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మంగారి మాస కళ్యాణం గోడ పోస్టర్లు ఆవిష్కరించిన

## శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు శ్రీవారి భక్తుల కోరిక మేరకు ప్రతి మాసంలో శుద్ధ ద్వాదశి రోజున శ్రీ మాతా గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవములను నిర్వహించుటకు అనుజ్ఞతో తొలి మాస కళ్యాణ మహోత్సవం గోడ పోస్టర్లను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా బుధవారం నాడు ఆవిష్కరించడం జరిగింది. గోడ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సాక్షాత్ విష్ణు స్వరూపులైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలందరూ విచ్చేసి తిలకించవలసిందిగా భక్తులను కోరారు. ఈ మాస కల్యాణ మహోత్సవం గత నెల 6 తేదీ 9 గంటలకు బ్రహ్మంగారి మఠం నందు లోక కళ్యాణము కొరకు ఈ కార్యక్రమ మహోత్సవము బ్రహ్మంగారి మఠ ప్రాంగణము నందు గల కళ్యాణ మండపం నందు నిర్వహించ బడుతుందన్నారు. కావున భక్తులెల్లరు స్వామి వారి కళ్యాణం తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందుకొని, స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నాయకులు యస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి, యల్లటూరు సాంబశివారెడ్డి, పూజ శివయ్య, మఠం సిబ్బంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాపుణ్య కార్యం

**మైదుకూరు మేజర్‌న్యూస్:** రక్తదాన వారోత్సవాల్లో భాగంగా బుధవారం మైదుకూరు మేధా డిగ్రీ కళాశాల, శ్రీ బాల శివ యోగేంద్ర మహరాజ్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో రక్త దాన శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా యువజనుల సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి "సాయి గ్రేస్" మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ "అందే పాపయ్య గారి రవీంద్ర" చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సాయి గ్రేస్ మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు విడి రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి 18 సంవత్సరాలు నిండి ఆరోగ్యవంతములైన యువతీ యువకులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఏ ప్రయోగశాలలో తయారవని రక్తము సాటి మనిషి స్పందించి రక్తదానం చేయడంతోనే ఈలోటును భర్తీ చేయగలమని కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల రక్త నిల్వలు దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, రక్తదానం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని



అన్నారు. ఈ రక్తాదాన శిబిరం నందు 54 మంది స్వచ్ఛంద రక్తదానం చేయడం జరిగిందని రక్తదాతలకుఅతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేధా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శెట్టి శ్రీనివాసులు, బాలశివ యోగేంద్ర మహారాజు ప్రిన్సిపాల్ సురేష్ బాబు, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, వివిధ స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు వాగ్దాడం శివ శంకర్, కిన్నెర ప్రసన్న, మెజీషియన్ హరేరామ్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, భూమిరెడ్డి కళ్యాణ్, దేవి శెట్టి సుబ్రహ్మణ్యం, రామాంజనేయులు సామాజిక కార్యకర్తలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ తనిఖీలు,

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** నాణ్యమైన మరియు అనుమతి కలిగిన విత్తన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలని విజిలెన్స్& ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ పి.మల్లికార్జునరావు మరియు ఏడీఏ సంగు వెంకటేశ్వర్లు దుకాణదారులకు సూచించారు. బుధవారం మైదుకూరు లోని పలు దుకణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ పి.మల్లికార్జున రావు ఆయా దుకాణాల్లో రిజిస్టర్లు తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా ఉన్నాయా లెవా అని పరిశీలించి రికార్డులను సక్రమంగా రాసి ఉంచుకోవాలని డీలర్లను హెచ్చరిం చారు .రైతులకు నాణ్యమైన మరియు అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ఆయా దుకాణాల్లో సరిఅయిన పత్రాలు లేని వాటిని పరిశీలించి అమ్మకాల నిలుపుదల చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలన్నారు. డిబిటి మిషన్ ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి రైతులకు ఎరువులు విక్రయించాలన్నారు. ఏడీఏ యస్.వెంకటేశ్వర్లు దుకాణాల్లో ఉన్న స్టాక్ నిల్వలను పరిశీలించి ,పారం ఓ లు అనుమతి కలిగి ఉన్నాయా లేదా అలాగే కాలం చెల్లిన ఉత్పత్తులు ఏమైనా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. రైతులకు అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు అందించి డీలర్ దగ్గర కూడా ఒక బిల్లు ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత ధరలకు మాత్రమే ఉత్పత్తులను రైతులకు విక్రయించాలన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డ్, ధరల పట్టికను అప్డేట్ చేసి ఉంచాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా వ్యాపార కొనసాగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**రికార్డు అప్డేట్ చేయని దుకాణాల అమ్మకం నిలుపుదల,**



1)జీవిసత్రంలోని శ్రీ శక్తి ట్రేడర్స్ నందు 3.6 MTs విలువ 52,200/ గల సరుకు రికార్డు అప్డేట్ చేయనందున అమ్మకపు నిలుపుదల చేశారు. 2)శ్రీ శ్రీనివాస ట్రేడర్స్ నందు 0.762 MTs విలువ 1,22, 640/- గల సరుకు ఫారం చూపకపోవడంతో అమ్మకపు నిలుపుదల చేశారు. 3) తిరుమల ఆగ్రో ఏజెన్సీస్ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు స్టాక్ అప్డేట్ చేయనందున 22,93, 893/స్టాక్ విలువకు అమ్మకపు నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డిఆర్ సి ఏడీఏ సంగు వెంకటేశ్వర్లు,యస్ .టెక్నికల్గో ఏవో గోవర్ధన్ జెడీఏ కార్యాల యం కడప, ఏ డి ఏ ఎం. కృష్ణమూర్తి, స్థానిక మండల వ్యవసాయ అధికారి ఈ. బలగంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాపాడు మండల ఉపాధ్యక్షులుగా బాలనరసింహారెడ్డి ఏకగ్రీవం



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల ఉపాధ్యక్షుడిగా పెద్ద చియ్యపాడు వైస్సార్సీపీ ఎంపీటీసీ శ్రీయపురెడ్డి బాలనరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప మండలాధ్యక్షురాలుగా ఉన్న పల్లవోలు ఎంపీటీసీ నగరి సుందరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ స్థానము కాళీ ఏర్పడింది. ఆ స్థానానికి బుధవారం చాపాడు మండల పరిషత్ సభా భవన కార్యాలయంలో ఉప ఎన్నిక జరిగింది, ఈ ఎన్నికలో ఒకటే నామినేషన్ రావడంతో ఎన్నికల రిటర్నింగ్ అదికారి బి.విజయలక్ష్మి బాలనరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.



ఈ సందర్భంగా బాల నరసింహారెడ్డి మాట్లాడుతూ నన్ను ఉపమండల అధ్యక్షులుగా నిలిపి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రాఘురామిరెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నన్ను నమ్మి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు పార్టీకి మరియు మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి ఏ సహాయ సహకారాలు కావలసిన అందిస్తూ ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్షుమయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్ళు..!

### కేజీబీవీ అదనపు గదులు ప్రారంభం - మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు 37 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రెండు అదనపు గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని రాబోవు రోజుల్లో ఇచ్చిన హామీల అన్నింటినీ నెరవేరుస్తారని తెలిపారు. ఇప్పటికే చాలా పథకాలు అమలు చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అధోగతి పట్టించిందని ఎమ్మెల్యే తెలిపారు. కస్తూర్బా గాంధీ విద్యార్థులు కష్టపడి బాగా చదివి మీ తల్లిదండ్రులకు మీ గురువులకు మంచి పేరు తీసుకురావాలని బాలికలకు ఎమ్మెల్యే సూచించారు. మీరు ఏ ఉన్నత స్థానంలో ఉన్న చదివిన పాఠశాలను మరిచిపోవద్దని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ విద్యార్థినిలకు సూచించారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు



పద్మలత, భాస్కర్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, నియోజకవర్గ టిడిపి నాయకులు మేకల శ్రీనివాసులుయాదవ్, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి ఇన్చార్జి కేజీబీవీ అదనపు గదులు నిర్మించిన కాంట్రాక్టర్ పాపినేని రాంబాబు, దువ్వూరు ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి, పొలిమేర రవీంద్రారెడ్డి, అందే శ్రీనివాసులు, పెంచికలపాటి వెంకటసుబ్బయ్య నాయుడు, గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, హుస్సేన్ షా, తాహిర్ హుస్సేన్, శెట్టి నాగరాజు యాదవ్, బందేఖాన్, టిడిపి కార్యకర్తలు,కేజీబీవీ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ తో మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం

### కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** సామాజిక స్పృహ తో మాదక ద్రవ్యాలను నిర్మూలించవలసిన బాధ్యత మనందరదని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మినీ సచివాలయ ఆవరణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం బుధవారం కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి చేతులమీదుగా పోస్టర్ లు విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మత్తు బారిన పడి అనారోగ్య సమస్య లతో సంసారాలు చిన్నాభిన్నం చేసుకోవడం ద్వారా జీవితాలు నాశనం చేసుకొంటున్నారని, ముఖ్యం గా యువత గంజాయి, పొగాకు లాంటి మత్తు పదార్థాలతో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి, వాటి జోలికి పోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, బయపు రెడ్డి,బలరాం రెడ్డి,సాంబశివా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్నప్ప,హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ , రసూల్, చంద్రమౌళి నూరుల్లా సేవాసమితి సభ్యులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పనితీరు మెరుగుపరచుకోండి

### ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాల అమలులో, అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం వీడి పనితీరు మెరుగుప రచుకొని, బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయా లని ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాల్లో వీఆర్వోలు, సచివాలయ అడ్మిన్స్ వెల్ఫేర్ సెక్రటరీలు,మండల గ్రామ సర్వేయర్ల తో ఐవీఆర్ఎస్ లో వచ్చిన ఫీడ్ బ్యాక్ నివేదికల పనితీరు పై డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు తో కలసి ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. క్రింది స్థాయి అధికారులు పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ఏలాంటి సమస్య అయినా కాలయాపన చేయకుండా వేగంగా స్పందించి చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, పథకాలపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారా లేదా అనే అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా( ఫీడ్ బ్యాక్) మనోభావాలను సేకరిస్తోందని తెలిపారు. ఇందులో ప్రధానంగా మూడు ప్రశ్నలు ఉన్నాయని అవి అధికారులు అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా, అధికారులు నోటీసులు జారీ చేశారా, దరఖాస్తును పరిశీలించి ఫీల్డ్ విజిట్ చేశారా అన్న అంశాలపై ఇప్పటివరకు ఐ వి ఆర్ ఎస్ ద్వారా సేకరించిన ఫీడ్ బ్యాక్ లలో పనితీరు మెరుగ్గా లేని వారిని గుర్తించి పిలవడం



జరిగిందన్నారు. ఇకపై క్రింది స్థాయి అధికారులు పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఐ వి ఆర్ ఎస్ నివేదికలపై ముఖ్యమంత్రి కార్యాలయం, చీఫ్ సెక్రటరీ స్థాయిలో మోనిటరింగ్ ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అందజేత ,అర్జీలు పరిష్కారం చూపడంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పని చేయాలన్నారు అన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ నివేదికలలో పనితీరు మెరుగ్గా లేని అధికారులపై తహసిల్దార్లు విచారణ పూర్తి చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం,తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు, సచివాలయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి కడప జిల్లా మున్సిపల్ బాగా కమిటీ కార్యదర్శిగా నిరంజన్ రెడ్డి నియామకం



**పులివెందుల మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుండి బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి కడప జిల్లా మున్సిపల్ విభాగ కమిటీ కార్యదర్శిగా నిరంజన్ రెడ్డిని నియామకమైనట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి పత్రికాముఖంగా మాట్లాడుతూ ముందుగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి కి మరియు తన తోటి వైకాపా కార్యకర్తలకు నాయకులకు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసిపి పార్టీ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అవకాశాన్ని కల్పించినందుకు వైసిపి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా, పార్టీ మనుగడ కోసం అనునిత్యం పోరాడుతానని, రానున్న రోజులలో 2029లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేంతవరకు ప్రతి కార్యకర్తకు నాయకులకు తోడుగా ఉంటూ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా అనునిత్యం పోరాడుతానని తెలిపారు

# భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా కొండాపురం గురు ప్రసాద్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీలో గత 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కొండాపురం గురు ప్రసాద్ కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాధ్యతలు అప్పగించారు. పార్టీలో టౌన్ ప్రెసిడెంట్ గా మరియు క్రియాశీలక సభ్యునిగా కొనసాగిస్తూ ఉండడం వలన భారతీయ జనతా పార్టీ ఈ రోజున ఆయనను స్టేట్ కౌన్సిల్ మెంబరుగా నియమించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి పార్టీ సభ్యుల ముందు సన్మానించారు. గురుప్రసాద్ ఇంకా ఎన్నో గొప్ప పదవులు బాధ్యతగా తీసుకొని నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ మాట్లాడుతూ పార్టీ నందు క్రియాశీలక పాత్ర పోషించిన గురు ప్రసాద్ కి ఈ బాధ్యత రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కష్టపడే వారికి భారతీయ జనతా పార్టీ నందు ఎప్పటికీ మంచి అవకాశం ఉంటుంది అన్న విషయానికి ఇదే నిదర్శనం అని ఆయన తెసిపారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండాపురం గురు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో గత 35 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సేవలకు పార్టీ నన్ను ఎప్పటినుంచో గుర్తించిందని, రాష్ట్రస్థాయి పదవులు కూడా తాను బాధ్యతగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుగుమంచిపల్లె రవిశంకర్, రాజుపాలెం మండల అధ్యక్షుడు ముల్లా అహ్మద్ యువమోర్చా నగర అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మరియు సతీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల లోని ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాం

### కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రతి ఎకరాకు డ్రిప్ అందించాం - కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన తుంగభద్ర హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి.



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల లోని ప్రతి ఎకరాకు నీళు అందిస్తామని,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రతి ఎకరాకు డ్రిప్ ఇవ్వడం జరిగిందన్నారు. మీ ప్రభుత్వంలో ఒక్క రైతు కు డ్రిప్ ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం లో పంప్ హౌస్ ల మరమ్మత్తుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలను తుంగభద్ర హెచ్ఎల్సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా ఆయన మాట్లాడుతూ చిత్రావతి రిజర్వాయర్ కింద 15 పంప్ హౌస్ లు ఉన్నాయని ఒక్క పంప్ హౌస్ లో కూడా ప్రాబ్లం లేదని కేవలం ఎర్రబెల్లి, భూమయ్యగారి పల్లి పంప్ హౌస్ లో ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయని అవి కూడా రిపేర్ అవుతాయని రిపేర్ అయిన వెంటనే నీళ్లను వదులుతామని అన్నారు. ఎర్రవల్లి పంప్ హౌస్ కు సంబంధించిన రైతుకు వైసిపి ప్రభుత్వం లో డబ్బులు చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రైతు కు డబ్బులు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.. వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు చేసుకున్న పంప్ హౌస్ లకు ట్రాన్స్ఫార్మర్లు సప్లై చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణకు కోటి రూపాయలు బడ్జెట్ ను విడుదల చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం లో కేవలం మూడు నెలలు మాత్రమే కెనాల్ లో నీళ్లు ఇచ్చారని, కూటమి ప్రభుత్వంలో 11 నెలలుగా నీళ్లు కంటిన్యూ గా ఇస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మత్తుతో, జీవితాలు చిత్తు చేసుకోవద్దు

## యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమంలో ఈగల్ టీం అధికారులు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్':** విద్యార్థులు మత్తుకు అలవాటు పడి బంగారుభవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో కోరారు, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని చైతన్య అకాడమీ జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ,చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లు గుర్తించినా లేదా గంజాయి




విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియచేస్తానని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు బధ్రతపై అవగాహన కలిగి ఉండాలి

## వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రయాణాల సమయంలో రోడ్డు బధ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. సోమవారం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు తప్పక పాటించాలని, లేని పక్షంలో జరిమానా, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అధిక లోడ్ తో ప్రయాణికులను ఎక్కించవద్దని, మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# గుణకణపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

## లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్

**లింగాల మేజర్‌న్యూస్:**లింగాల మండలంలోని గుణగనపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులతో సమావేశం నిర్వహించి ప్రకృతి వ్యవసాయంలో పండించే రైతుల తోటలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే గుణగణపల్లె గ్రామంలో ఒకచోట కి రైతులను పిలిపించి రైతులకు తగు సూచనలు వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలను చూసి రసాయనిక వ్యవసాయంలో పండించిన పంటలను చూసి ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలు చాలా బాగున్నాయని తెగులు తక్కువ నాణ్యత ఎక్కువ ఆరోగ్యానికి మంచిది అని ఆయన ఆ రైతులతో మాట్లాడారు.

అలాగే నెక్ట్స్ జరగబోయే భవిష్యత్తులో ప్రకృతి పరంగా పండించిన భూములలోనే పంటలు బాగా పండుతాయని రసాయ ఎరువులు వాడిన భూములు సౌడువారిపోయి పంటలు రావని రైతులకు



వివరించారు. మనం జరగబోయే నెక్ట్స్ జనరేషన్ లో మన భావితరాల పిల్లలకు చౌడువారిన భూములనే అందిస్తారని అందువల్ల ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం బాట పట్టి ప్రకృతి వ్యవసాయం చేసి మన భూమిని బాగుపరిచేవాలమైతే, మన ఆరోగ్యాలు బాగుపరచుకునే వాళ్ళం అవుతామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్, ఆర్ బి కే సిబ్బంది,ఐ సి ఆర్ పి లు, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రజల సంతృప్తి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో పట్టణ, మండల పరిధిలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుండి సంతృప్తి వెలువడు తోందని టిడిపి నాయకులు తెలిపారు. బుధ వారం మండలంలోని శంకరాపురం పంచా యతీ లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శంకరాపురం మారుతీప్రసాద్ ఇంటింటికి తిరిగి వారి సమస్యలను మై టిడిపి అప్ ద్వారా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పెంచిన 4000 రూపాయల ఫించన్, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం గురించి ప్రజలను అభిప్రాయాలు అడుగగా వారి నుండి సానుకూల స్పందన లభించిందని వివరించారు. అదేవిధంగా పలు సమస్యలు తెలపగా వాటిని ఎమ్మెల్యే, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ యువజన నైపుణ్యదినోత్సవం కార్యక్రమం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం వేడుకల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఒకేషనల్ ఎడ్యుకేషన్లో భాగంగా విద్యార్థులచేత క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలల్లో ప్రథమ మరియు ద్వితీయ స్థానం నందు ఎంపిక కాబడిన విద్యార్థులకు బహుమతులను మరియు సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎం డి ఇలియాజ్ అహ్మద్ మాట్లాడుతూ వృత్తి విద్య నందు గల నైపుణ్య కోర్సులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ పాఠశాల నందు గల ఐటీ మరియూ ఐటీ ఎలక్ట్రానిక్స్ మరియు బి ఫ్ ఎస్ ఐ వంటి ఒకేషనల్ టెక్నికల్ కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో వారికి కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. ఈ కోర్సుల



ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు గురు మోహన్,తేజ, మధురిమ, గోశెట్టి రామ్మోహన్, పద్మనాభయ్య,నాయక్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20న ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఈనెల 20న ఆర్ఎక్స్ గో మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డా.షరీఫ్ తెలిపారు. స్థానిక గాంధీరోడ్డులోని ఆర్ఎక్స్ గో మెడికల్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన ఈ శిబిరం నందు హిమోగ్లొబిన్, ఎముకల సాంధ్రత తదితర పరిక్షలు ఉచితంగా చేయనున్నారు. ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు అందుబాటులో ఉంటారని,మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎర్రచందనం కాపాడుదాం అడవి తల్లిని రక్షిద్దాం పై కళా జాతర



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లోని ఎగువ రామాపురం లో పోలీస్ కళా జాత బృందం వారు ఎర్ర చందనం కాపాడుదాం – అడవి తల్లిని రక్షిద్దాం అనే కార్యక్రమం నిర్వహించారు. అడవుల్లోని చెట్లను రక్షించాలని కోరారు. ఎర్రచందనం నరకడం, రవాణా చేయడము నేరమన్నారు. ప్రజలు ఎర్రచందనం చెట్లను ప్రకృతి ప్రసాదించిన వరంగా భావించి వాటిని జోలికి పోవద్దన్నారు. ఈ సందర్భంగా కడప నరసరాజు బృందం పాటలు మరియు నాటకాల ద్వారా ప్రజలు ప్రజలను చైతన్యపరిచారు. అంతే కాకుండా రోడ్డు ప్రమాదాల గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు కలసపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎగువ రామాపురం ప్రజలు నరసరాజు కళాబృందం వారు పాల్గొన్నారు.

# రోడ్డు బధ్రతపై అవగాహన కలిగి ఉండాలి

## – వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రయాణాల సమయంలో రోడ్డు బధ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. సోమవారం సిబ్బం దితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ హెల్మెట్ లేకుండా ప్రయా ణిం చడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిభందనలు తప్పక పాటించాలని, లేని పక్షంలో జరిమానా, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అధిక లోడ్ తో ప్రయాణికులను ఎక్కించవద్దని, మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# పాత బావులను వర్షపు నీటితో నింపాలి

## ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన భగీరథ..



**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధి లోని పాత బావులకు వర్షపు నీటిని మళ్లిం చాలని కొప్పోలి పంచాయతి గొల్ల ఓబాయపల్లి గ్రామానికి చెందిన రైతు పాలంపల్లి రామాంజనేయరెడ్డి ( భగీరథ) ఎంపీడీవో రఘురాంకు వినతి పత్రం అందజేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి భూగర్భ జలాలు పెంచేందుకు ఇంకుడు గుంతలను తీయాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పాత బావుల్లోకి వర్షపు నీరు మళ్లించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు వృధాగా దిగువకు వెళ్ళిపోతున్న వర్షం నీటిని ఒడిసిపట్టుకోవాలన్నారు రాబోయే తరాలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు పాత బావులు అనుకుని ఉన్న రైతుల బోరుబావులు తాగునీటి బోర్లకు సమృద్ధిగా నీరు ఉంటుందన్నార పాత బావులను వర్షపునీటిని నింపడం వల్ల వేసవికాలంలోచాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు